International Journal of Academic Research
P-ISSN: 2348-7666: Impact Factor: 7.215
Homepage: https://www.ijar.org.in/
Volume-13, Issue-2(2), Apr-Jun-2026
This work is licensed under a Creative Commons Attribution 4.0 International License [CC BY 4.0]

# కావ్యశ్రీ గుండాబత్తుల నారాయణరావు సాహితీ వరివస్య

**డాక్టర్. గుర్లింక ధర్మరాజు**

విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు, తెలుగుశాఖాధ్యక్షులు, మహారాణీ కళాశాల, పెద్దాపురం, కాకినాడ జిల్లా

**కావ్యశ్రీ గారి జీవితము-రచనలు**

కావ్యశ్రీ గుండాబత్తుల నారాయణరావు గారు కోనసీమలోని ఉప్పలగుప్తం మండలంలోని చల్లపల్లి అను గ్రామములో 15-7-1930 న జన్మించిరి. తల్లి సూర్యరత్నమ్మ, తండ్రి సత్యనారాయణమూర్తి, శ్రీ సత్యనాన్నారాయణమూర్తి గారు చల్లపల్లిలో ఆ రోజుల్లో రాత్రి సమయాన కిరోసిన్ దీపపు వెలుగులో భారత భాగవత రామాయణాది కథలను ఎంతో చక్కగా శ్రావ్యంగా సామాన్యజనుల కర్థమయ్యే రీతిలో చదివి వినిపించేవారు. వీరు యక్షగానములను కూడా ప్రదర్శించేవారు. చక్కని నాట్యము వీరి సొంతము. జ్యోతిశ్శాస్త్రంలో కూడా వీరు ప్రావీణ్యులు. శ్రీరామ కథా ప్రపంచములో ఆత్మదర్శనము లో తాత, తండ్రులను గూర్చి శ్రీ నారాయణరావు గారు ఇట్లు నుడివినారు.

“పాయని కీర్తిశాలి! గుణవంతుడు! న్యాయవిదుండు! దాత! నా
రాయణ సామిగారు! కులరత్నము! మా పరిణామహుండు! మా
నాయనగారు జ్యోతిషము నాట్యము నేర్చినదిట్ట! సత్యనా
రాయణ మూర్తి గారు! జనరంజక కావ్యపురాణ పాఠకుల్!”

-శ్రీరామకథా ప్రపంచము, ఆత్మదర్శనము, 24వ పద్యము.

పై ఆధారమును బట్టి వీరిది పండిత వంశము.

భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో ఆంగ్లదమన నీతికి ఛాందస ముస్లిం సోదరులు ఆజ్యంపోసి హిందూ ముస్లిం ఐక్యతకు విఘాతం కలిగించిన సందర్భంలో ముస్లిముల ధాటికి బలైన హిందువుల దైన్యాన్ని “మంగళసూత్రం” అనే ఖండిక ద్వారా కవిగారు తన ఆవేదనను ఈ క్రింది విధముగా వెలిబుచ్చిరి.

“నవకాళీజనమారణాలు విన చింతాక్రాంత చిత్తమ్ముజో
కవితావేశము పొంగి వచ్చినది రంగత్తుంగ గంగాతరంగ్
గవితానమ్మయి! దాన జుట్టితిని శ్రీకారమ్ము నాకైతుకున్
నవమౌ “మంగళసూత్ర నామ మిరవందన్ దేశికుల్ మెచ్చగన్”

-ఆత్మదర్శనము, 32వ పద్యము (శ్రీరామకథా ప్రపంచము)

ఉన్నత పాఠశాల విద్య : కావ్యశ్రీ గారు నగరంలో మాధ్యమిక విద్య పూర్తియైన తరువాత రాజోలులో బోర్డు హై స్కూలులో 9వ తరగతి నుండి పదో తరగతి వరకు చదివిరి. కవిగారు ఈ సమయంలో స్వయంగా వ్రాసిన పద్యములను శ్రీరామకథా ప్రపంచంలో నున్నవి పరికింతము. దీనిని బట్టి అప్పటికే కవి గారికి కవితావేశముప్పొంగినది.

**బోయిభీమన్న శిష్యరికంలో...**

1943లో కోనసీమలోని మామిడికుదురులో పద్య కవితాపితామహుడు పద్మశ్రీ బోయి భీమన్న ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పాఠశాల అది. అదే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గుండాబత్తుల నారాయణరావు ఆయన స్ఫూర్తితోనే కవితాలోకంలోకి అడుగుపెట్టారు. ఆయన సూచనతోనే గుండాబత్తుల సాహితీBeత్తగా ఎదిగారు. నేటికీ బోయి భీమన్ననే తొలి గురువుగా కొలుస్తున్నారు. గుండాబత్తుల నారాయణరావు అసలు పేరు కంటే ఆయన కలం పేరు 'కావ్యశ్రీ'తోనే ఆయనకు ప్రాముఖ్యత... ప్రాచుర్యం లభించింది.

పాడేరులో ఉద్యోగం చేసేటప్పుడే అక్కడి సంప్రదాయములను ఆకళింపు చేసికొని "వారు వ్రాసిన" శ్రీరామకథా ప్రపంచములో లవంగి పాత్రను సృష్టించి సీతమ్మతల్లి లక్ష్మణుని నిందించుట ద్వారా వచ్చిన చెడ్డను తొలగించిరి. అక్కడి సంప్రదాయమేమంటే "అన్నగారు చనిపోయినచో ఆ కుటుంబంలోని అతని తరువాతవాడు ఆ వదినగారిని వివాహం చేసికొనే సంప్రదాయం అక్కడ ఉంది. ఇట్లాంటి సంప్రదాయం ఆటవిక సంప్రదాయంగా నున్నది కనుక "సీతమ్మతల్లి లక్ష్మణుణ్ని అనుమానిస్తుంది, దూషిస్తుంది తప్ప ఆమె తనంత తానుగా దూషించలేదని పాఠకులకు తెలిసి సీతమ్మతల్లిపై జాలి కలుగుతుంది కాని ద్వేషభావం కలుగదు. ఈ మార్పు సీతమ్మ వ్యక్తిత్వాన్ని ఇనుమడింప చేసినది.

కవిగారి పాండిత్యమునకు, సామాజిక, స్పృహకు మెచ్చి పెక్కు మంది వారిని బిరుదులతో సన్మానించిరి. ఆ వివరము క్రింద పేర్కొనడమైనది.

**బిరుదులు** : "వాస్తు బ్రహ్మ" ఈ బిరుదును పి.డబ్ల్యు.డి. ఎంప్లాయిస్ యూనియన్ ఆర్గనైజేషన్ మరియు ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ప్రదానము చేయడము జరిగినది. ఇంకనూ "కవిరత్న" సాహితీమిత్రమండలి వారిచే బిరుదు పొందిరి. 1967లో శ్రీ బొందా కనక లింగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో "కవితా సుధాకర" అనే బిరుదుతో సత్కరించినారు.

**సన్మానము :** "మానవుడు" (నాటిక) శ్రీ కళా వెంకట్రావు గారు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు గారిచే మానవుడు నాటిక ప్రదర్శనానంతరం మంచి సన్మానం జరిగింది.

కావ్యశ్రీ గారికి పదియాఱవయేటనే రచనా వ్యాసంగమారంభమైనది. 1946లో రాజమండ్రి నుండి వెలువడే "కోకిల" పత్రికలో వారి మొట్టమొదటి రచన అచ్చయినది. తరువాత రాజోలు నుండి వెలువడే "సుదర్శిని" అమలాపురం నుండి వెలువడే "వెన్నెల", పెనుగొండ నుండి వెలువడే "ప్రభాత్" మద్రాసు నుండి వచ్చే "యువ" పత్రికలు కావ్యశ్రీ గారి రచనలనేకం ప్రచురించినవి. పిమ్మట "కృష్ణా పత్రిక" "ఆంధ్రప్రభ", "ఆంధ్రపత్రిక", "భారతి" వంటి ప్రముఖ పత్రికలు కూడా వారి రచనలను ప్రచురించినవి.

1950లో అంటే వయసు ఇరవై యేళ్లు నిండక ముందే మొట్టమొదటి పద్య కావ్యం "కావ్యశ్రీ" ఖండకావ్య సంపుటి ప్రచురింపబడినది. అదియే వారి కలము పేరుగా స్థిరపడినది.

4/1956 - భారతి మాస పత్రికలో ప్రచురింపబడిన "మానవుడు" నాటిక పదివేలకు పైగా ప్రదర్శనలు జరుపుకొన్నదని నాటకరంగ ప్రముఖుల అంచనా. మానవుడు నాటికను ప్రదర్శించని ఔత్సాహిక నాటక సమాజం లేదంటారు. ఈ నాటిక ఇతర రాష్ట్రాలలో కూడా ప్రదర్శింపబడినది. వేలాది బహుమతుల నందుకొన్నది. ఎందరో యువ రచయితలకు మార్గదర్శకమై నవ రచనలకు దోహదం చేసినది.

2/1958 - భారతిలో ప్రచురింపబడిన వారి కథానిక "అంతరాలు" విశేష పాఠకాదరణ పొంది ఇతర భాషలలోనికి అనువదింపబడింది.

వీరి రచనలలో కొన్ని సంఘటనలు.

శ్రీ పరమహంస దివ్యకథా సుధ: ఇది శ్రీ రామకృష్ణ పరమహంస జీవితము - సూక్తులు - పద్య రూపములో వెలువడిన మొట్టమొదటి ఆధునిక జీవిత చరిత్రము మరియు వేదాంత గ్రంథము 2/1959.

కావ్యశ్రీ "గుండాబత్తుల నారాయణరావు" గారు రచించిన ప్రహేళిక గ్రంథమును డా||సి.నా.రెడ్డి గారు ఆవిష్కరించిరి. ఈ సభలో ప్రత్యేక ఆహ్వానితులు డా|| అవంతస సోమసుందర్ గారు, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారు తదితర పెద్దలు పాల్గొని కవిగారిని ప్రశంసించినారు.

ఈ ప్రహేళికను కళాపోషకులు, కళ్యాణ గుణాకరులు సరస హృదయులు, సంఘు సేవా పరాయణులు శ్రీ దంతుల సూర్యారావు గారికి అంకితమిచ్చినారు.

**కౌరవ పాండవీయము :–**

కావ్యశ్రీ గారు "ఈ కౌరవ పాండవీయం - పౌరాణిక వచన నాటకం - ఔత్సాహిక నాటక సమాజాల అభ్యర్థనపై రచించినారు. ఇది అత్యంత ప్రజాదరణ పొందినది. దీనిని మైసూర్ విశ్వవిద్యాలయం వారు డిగ్రీ స్థాయిలో పాఠ్యగ్రంథముగా ఎంపిక చేసిరి.

**బాల నాటికలు :–**

1965 నాటికల సంపుటి. బాలసాహిత్యం - డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ వారిచే ఆమోదం పొందిన నాటికాగుచ్ఛము. 1. వాడిన పువ్వు, 2. పీడనిబంధం 3. కిరాయి హంతకుడు 4. స్నేహితుడు.

**ఆకశవాణిలో ప్రసారమైన నాటికలు :–**

కవి గారు తమ సాహిత్య సేవను ఆకాశవాణి ద్వారా కూడా ప్రచారం చేసిరి.

1. మానవుడు - విజయవాడ కేంద్రం నుండి
2. సమర్పణ - విజయవాడ కేంద్రం నుండి
3. గృహ కల్లోలం - హైదరాబాద్ కేంద్రం నుండి.
4. నవయుగానికి నాంది - హైదరాబాద్ కేంద్రం నుండి.
5. స్నేహితుడు - హైదరాబాద్ కేంద్రం నుండి.
6. మంచుతెర - విశాఖపట్నం కేంద్రం నుండి.
7. నల్లమబ్బు - విశాఖపట్నం కేంద్రం నుండి.
8. పెళ్ళిటేరం - విశాఖపట్నం కేంద్రం నుండి.
9. విశ్వరూప సందర్శనం - విశాఖపట్నం కేంద్రం నుండి.
10. అనుబంధం - విశాఖపట్నం కేంద్రం నుండి.

**కవితా స్రవంతి :–**

ఇంకా ఆకాశవాణి "కవితా శ్రవంతిలో పద్యపఠనములు" కార్మికుల కార్యక్రమంలో చేసిన ప్రసంగాలు "వాస్తు శాస్త్రము" మన పురాణాల్లోని సాంకేతిక విజ్ఞానము వంటి విషయాలపై చేసిన ఆకాశవాణి ప్రసంగవ్యాసాలు వివిధ పత్రికల్లో అచ్చయిన కవితలు-గేయాలు అనేకమున్నవి.

**శాస్త్ర పరిశోధనా గ్రంథము - ''అభ్యుదయ వాస్తు శాస్త్రము'' :**

ఈ వాస్తు శాస్త్ర గ్రంథమునకు "వాస్తు బ్రహ్మ" బిరుదు లభించినది.

**పద్య కావ్యాలు**

1. కావ్యశ్రీ (ఖండకావ్య సంపుటి)
2. శ్రీ పరమహంస దివ్యకథా సుధ
3. శ్రీరామకథా ప్రపంచము
4. రాధికా మధురాష్టకము
5. పద్మావతీ పరిణయము

**International Journal of Academic Research**
P-ISSN: 2348-7666: Impact Factor: 7.215
Homepage: https://www.ijar.org.in/
Volume-13, Issue-2(2), Apr-Jun-2026
This work is licensed under a Creative Commons Attribution 4.0 International License [CC BY 4.0]

6. బ్రహ్మాస్త్రాలు
7. కోనసీమ
8. శ్రీ చెన్నమల్లేశ్వర శతకము
9. శ్రీ సత్యసాయి కందమాల

**నాటకాలు :–** 1. ప్రతిఫలం 2. కలెక్టర్ 3. చినబాబు 4. కౌరవపాండవీయం 5. అభ్యుదయం 6. ధర్మానికి మెలకువ వస్తే 7. సామ్రాట్ విక్రమాదిత్య 8. శ్రీకృష్ణ సుయోధన 9. కౌరవ పాండవీయము (ఇది అత్యంత ఆదరణ పొంది మైసూర్ యూనివర్సిటీలో పాఠ్యగ్రంథముగా నిర్ణయింపబడినది) మున్నగునవి.

**నాటికలు :–** 1. ఆటకట్టింది 2. మానవుడు 3. సమర్పణ 4. స్వీకారం 5. శ్రేయోభిలాషి 6. రాబందులు 7. బెడిసికొట్టింది 8. ఎవరిమేముభర్త 9. పిలిచి పిల్లనిస్తామంటే.

**నవలలు :–** 1. కవికుమార్ 2. జగదంబ 3. పరిష్కారం 4. పరీక్ష 5. మగువలు-మగవాళ్ళు 6. పచ్చలు - పగడాలు 7. మొదటిరాత్రి కథ 8 మూగవోయిన రాగవీణ 9. ముళ్ళపొదల్లో మల్లెపూలు 10. మనసుంటే మార్గముంది 11. రాగమయి 12. దయ్యాలు చెప్పిన కథలు (ఆంధ్రప్రభ వీక్లీ సీరియల్ 1984) 13. ముళ్ళు - చిగుళ్ళు.

**కథానికలు :–** 1 నల్లద్దాల కళ్ళజోడు 2. నల్లంచుల తెల్లచీర 3. చంద్రవదన 4. నంగనాచి 5. వరలక్ష్మి 6. అంతరాలు (ఇతర భాషలలోనికి అనువదింపబడింది) 7. బుద్ధం శరణం గచ్ఛామి 8. నమ్మలేని నిజాయితీ 9. నివురు గప్పిన నిప్పు 10. ఆగంతకుడు 11. చివరి సేరం 12. అమ్మ మనసు.

**పీఠికా సాహిత్యము :–** శ్రీ పచ్చిమాల శివనాగరాజు రచించిన శ్రీ కాంచన దుర్గా శతకమునకు పీఠిక వ్రాసిరి. అదే కావ్యమునకు పరిష్కృతము చేసిరి.

**ప్రసంగ సాహిత్యము :–** ఆకాశవాణిలో కవితా శ్రవంతిలో పద్య పఠనాలు, కార్మికుల కార్యక్రమంలో చేసిన ప్రసంగ వ్యాసములు.

"కందమాల" కావ్యశ్రీగారు శ్రీ సత్యసాయి బాబానుద్దేశించి వేదాంతపరంగా సాగిన రచన "కందమాల" అందు అన్నియూ కంద పద్యములే. గురు వందనము కూడా కందములోనే ఉంది. కావ్యశ్రీ గారు తమ గురువు గారైన వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి గారిని తలవని క్షణము లేదు. వారు వ్రాసిన పుస్తకంలో గురువు గారిని పూజించని పుస్తకం లేదు. ప్రతి పుస్తకంలోనూ గురుస్తుతి తప్పనిసరి.

కావ్యశ్రీ గారు "శ్రీ కృష్ణ సుయోధన" అనే పౌరాణిక నాటకమును ఇటీవలె రచించిరి.

వీరి సాంఘిక జీవితము ఎంతో నియమబద్ధమైనది. కావ్యశ్రీ వీరు "జవ్వనపు మూగ కోరికలను మ్రోయనీ గుండె బ్రద్దలైపోదుగాని, కాలుజారిన పిదప రా జాల దింక ముందూ పరికించి నడుపుమేలందుకైన అన్న పద్యము ప్రథమోదాహరణము. ఒక జీవితమునకు శీలము ఎంత ముఖ్యమో తెలియజేయు పద్యమిది. ఇట్లాంటి నీతి

పద్యములను కంఠస్థం చేసి శ్రీమతి పుష్పాల అలివేలు మంగతాయారు గారనే స్త్రీమూర్తి తన జీవితమును ఎంతో పవిత్రంగా మలచుకొన్నారు. అట్లాగే స్త్రీ పురుషులకిరువురికీ నీతి అవసరమని శ్రీరామకథా ప్రపంచములో బోధించిరి. మరియు స్త్రీకి స్వేచ్ఛ అవసరమని బోధించుచూ ఆ స్వేచ్ఛ విశృంఖలము కాకూడదని బోధించిరి. శ్రీరామకథా ప్రపంచములో, కోనసీమలో కూడా స్త్రీని గూర్చి ఎంతో అందంగా బోధించిరి. వీరు రాజకీయములో నున్న కుళ్ళును ఎండగట్టిరి. సమాజం ఎలా ఉండాలో, ఎలక్షన్ల విధానం ఎట్లా ఉండాలో, కులమత భేదాలు ఎట్లా సమసిపోవాలో మంచి సమాజంలో బ్రతకడం ఎంత అందమో బోధించిరి. వీరి సాంఘిక జీవితము ఎంతో ఆనందమయంగా ఉంటుంది. వీరి నాటికలలో "మానవుడు" ఎంతో ప్రసిద్ధి చెందిందంటే ఆ కథలో ఉన్న చక్కదనమే దానికి కారణం. వీరి "అభ్యుదయం" నాటిక ఎంతో పేరు తెచ్చుకున్నది. కులమత భేదాలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో రచించిన నాటిక ఇది. ఆనాడు సి.ఎమ్. గారు శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ఈ నాటికను మెచ్చుకుంటూ కవిగారికి 500 రూపాయలు బహుమతిగా నిచ్చుటే అందుకు ప్రబల తారకాణము. ఆనాడు పశ్చిమ గోదావరి జిల్లా పిప్పరలో జరిగిన ఆ సభ అందుకు సాక్ష్యము. ఆనాటి జన సందోహం గురించి ఆ సభను చూచిన వారు చెబుతుంటే ఎంతో ముచ్చట గొల్పుతున్నది. వీరు సమాజానికి మంచి మార్గాన్ని అద్దం పట్టి చూపారు. చెడును పారద్రోలు మార్గాలను ఎన్నింటినో చూపారు. దీనికి తారకాణమే వీరు రచించిన "బ్రహ్మాస్త్రాలు" కావ్యము. సాంఘిక పరంగా వీరు ఎందరో దర్శకులను తీర్చిదిద్దారు. చల్లపల్లిలో వీరు "త్రాగు నీరు" కోసం ఎంతో శ్రమించి ఓవర్ హెడ్ ట్యాంక్ కట్టించినారు.

**వాస్తు ప్రావీణ్య జీవితము :**

శ్రీ గుండాబత్తుల నారాయణరావు గారు రచించిన "అభ్యుదయ వాస్తు శాస్త్రము" అనే గ్రంథములో 18 అధ్యాయములున్నవి.

కావ్యశ్రీ రచనలపై డా|| గుర్లింక ధర్మరాజు, వై.రత్నాకర్ లు పరిశోధనలు జరిపి గ్రంథాలు రచించారు.

"కావ్యశ్రీ" నారాయణరావు గారికి సహృదయులైన పెద్దలు ఇచ్చిన అక్షరాశీస్సులు

"చిరంజీవి నారాయణరావును నేను దీవింపబడిన వాడనైనా మెచ్చుకొనక తప్పినదికాదు. ఈతని కవిత కొన్ని పట్ల పోతనామాత్యుని కొన్ని పట్ల వేమనను తలపించును" (1959-దివ్య కథా సుధ). విద్వత్ కవిశేఖర, కవితాభూషణ, వెంపరాల సూర్యనారాయణశాస్త్రి.

"అనర్గళమైన ధార! దానికితోడు గుణరమ్యత!

భావస్పష్టత !" (1988 శ్రీరామకథా ప్రపంచము) అభినవ తిక్కన, కళా ప్రపూర్ణ, మదునాపంతుల సత్యనారాయణశాస్త్రి"

గణాలపేరేర్పే పద్యరచనకాదు, శ్రీ గుండాబత్తుల నారాయణరావు గారు పద్యశిల్పరహస్యవేది" (1992-పద్మావతీ పరిణయము) జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా|| సి.నారాయణరెడ్డి, ఎమ్.ఎ., పిహెచ్.డి.

"కావ్యశ్రీ గారి ప్రతిభా పద్యరచనాశక్తి కల్పనాచాతుర్యం ప్రశంసింపదగినవి. (1992 రాధికా మధురాష్టకము)- డాక్టర్. మద్ది గోపాలకృష్ణారెడ్డి, ఎమ్.ఎ, పిహెచ్‌డి, విశ్రాంత వైస్ ఛాన్సలర్.

"కావ్యశ్రీ నారాయణరావు గారు పాండిత్యములో పెంపరాలవారి శిష్యులైనా పద్య నిర్మాణంలో కరుణశ్రీకి వారసులు" (1997 బ్రహ్మాస్త్రాలు) - ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, ఎం.ఎ., పిహెచ్‌డి, సాహిత్య పీఠాధిపతి.

"వాస్తుబ్రహ్మ అగుటవల్ల కావ్య నిర్మాణంలో చక్కని శిల్పం చూపించారు. పేరొందిన నాటకకర్త కావడంవల్ల దృశ్య సాక్షాత్కారం పతాక సన్నివేశం వంటి లక్షణాలతో నాటకీయత కూడా ఈ రచనలో చోటుచేసుకుంది. (2000 కోనసీమ) వీరిది మంచి కవిత్వం! ముద్దులూరేధార! ముచ్చటైన శయ్య! సహజ ప్రసంగతి నొందిన కవిత! (2001 శ్రీ చెన్నమల్లేశ్వర శతకము)

కవిరత్న కవితావిశారద కవితాభూషణ

కందుకూరి శ్రీరామచంద్రమూర్తి, ఎం.ఎ.,

**కావ్యశ్రీ గారికి ఉగాది పురస్కారం :**

తెలుగు సాహితీ రంగానికి విశిష్ట సేవలందించిన శ్రీ గుండాబత్తుల నారాయణరావు గారికి అమలాపురం సాహితీ మిత్రమండలి వారు ఏప్రిల్ 13, 2002 ఉగాది పురస్కారమును ప్రదానము చేయుటతోబాటు "కవిరత్న" బిరుదుతో ఘనంగా సన్మానించారు. (వార్త దినపత్రిక - ఏప్రిల్ 14, 2002)